దోమల మోత.. వ్యాధుల బెడద

- మున్సిపాలిటీలో పడకేసిన పారిశుద్ధ్యం
- నివాసాల మధ్య నిలిచిన మురుగు, వర్షపు నీరు
- సమస్యల పరిష్కారంపై దృష్టిసారించని యంత్రాంగం



పట్టణంలోని చేపల, మటన్ మార్కెట్ రోడ్డు పక్కన నిలిచిపోయిన వర్షపు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు

నారాయణపేట టౌన్: పట్టణంలో దోమల బెడద ఎక్కువైంది. పెరుగుతున్న దోమలతో పలు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో నివాసాల మధ్య కుంటల్లో వర్షపు నీరు చేరడంతో ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. తాత్కాలిక కాల్వలు, ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారం పేర్కొపోయి దోమల సమస్య విపరీతంగా పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా దోమలు గుయ్‌మంటూ దాడి చేస్తున్నాయని బీసీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, జంగిడిగడ్డ, కిందిగేరి, సింగార్‌బేస్, సాయివిజయ్ కాలనీ, సివిల్‌లైన్ తదితర ప్రాంతాల వాసులు వాపోతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్‌తోపాటు ఇతర నివారణ చర్యలు ఏ మాత్రం చేపట్టాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వివిధ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధాన డ్రైనేజీలను పూడికతీత పనులు వంటివి పూర్తిస్థాయి చేపట్టకపోవడంతో ప్రధాన డ్రైనేజీలో మట్టి, ప్లాస్టిక్ కవర్లు నిండుగా పేర్కొపోయి మురుగునీరు పారకుండా నిల్వకావడంతో దోమల సమస్యతోపాటు దుర్వాసన వెదజల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ఏరియా, హైదరాబాద్‌రోడ్, పళ్ల యాద్గీర్‌రోడ్, సింగార్‌బేష్, కొత్తబస్టాండ్ పలు చోట్ల ఉన్న ప్రధాన డ్రైనేజీల్లో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు, వ్యర్థాలు పెరుగుతున్న కనీసం వాటిని తొలగించకపోవడంలేదని వాపోతున్నారు. వారానికి ఒక్కసారైన ఫాగింగ్ చేపట్టడం లేకపోవడంతో దోమల బెడదతో ఇప్పటికే వ్యాధుల భారినపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పట్టణంలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తచెదారం



పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో పరిస్థితి

సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం..

ప్రస్తుతం ప్రధాన డ్రైనేజీలో జేసీబీ ద్వారా మట్టి, వ్యర్థాలు తొలగిస్తున్నారు. అన్నిచోట్ల తొలగిస్తాం. వర్షం కారణంగా ఫాగింగ్ చేపట్టలేదు. వర్షం తగ్గిన వెంటనే ఫాగింగ్ చేయిస్తాం. ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

– సునీత, మున్సిపల్ కమిషనర్, నారాయణపేట

క్లుప్తంగా

రేపు మండల సమావేశం

నారాయణపేట రూరల్ : మండల సర్వసభ్య సమావేశాన్నిఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

చదువుపై దృష్టి సారించాలి

నారాయణపేట రూరల్ : చదువుపై దృష్టి సారించి మంచి మార్కులతో తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి అన్నారు. బుధవారం స్థానిక బీసీ గర్ల్స్‌హాస్టల్‌లో విద్యార్థినులకు నోటుపుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమయాన్ని వృథా చేయకుండా చక్కగా చదువుకోవాలన్నారు. వార్డెన్ రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకస్మికంగా పాఠశాలల తనిఖీ



కృష్ణా: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతోపాటు తంగిడిలోని ప్రాథమికొన్నత పాఠశాలలను ఎంఈఓ వెంకటయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్నిపరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థుల అభ్యాసనపై ఉపాధ్యాయులతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం నిజాముద్దీన్, ఉపాధ్యాయులు నాగరాజ్, విరుపాక్షప్ప, సీఆర్‌పీ అమీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ధన్వాడ: మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో బుధవారం లబ్ధిదారులకు కల్యాలక్ష్మి, షాదిముభారక్ మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని 68మందికి ఆయన చెతులమీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికిని అభివృద్ధి చేసేవిధంగా పథకాలు తీసుకొచ్చిందని అన్నారు.

విద్యావ్యవస్థపై ప్రభుత్వం శీతకన్ను

నారాయణపేట రూరల్ : విద్యారంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఏబీవీపీ నాయకులు విమర్శించారు. పట్టణంలోని శ్రీసాయి, ఎస్‌వీఎస్ కళాశాలల్లో విద్యార్థి సభ నిర్వహించి ఆగస్టు 1న నిర్వహిస్తున్న చలో హైదబాద్‌పై చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ వైఫల్యాలను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వానికి విద్యార్థుల సత్తా చాటడానికి నిర్వహిస్తున్న బహిరంగసభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, చరణ్, వెంకటరమణ పాల్గొన్నారు.

రథయాత్ర వాల్‌పోస్టర్ విడుదల

నారాయణపేట రూరల్ : పాత పెన్షన్ విధానం అమలు లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన రథయాత్ర వాల్‌పోస్టర్‌ను బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ విధానంతో చాలా నష్టపోతున్నారని వాపోయారు. 16న ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమైందని, 29న నారాయణపేటకు చేరుకుంటుందన్నారు. విద్యాసాగర్, శ్రీనివాస్, యశ్వంత్, నరేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉద్యమంతో మండలం సాధించుకుందాం

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండలో 71వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. బుధవారంవృద్ధులు దీక్షలో కూర్చొగా సాధన సమితి సభ్యులు దండలు వేసి దీక్షలు ప్రారంభించి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు, మండలాలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన కోటకొండ గ్రామస్తులు అన్ని అర్హతలు ఉన్న తమ గ్రామాన్ని మండలం చేయాలని ప్రతిపాదనలు పంపినా తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు.ఎన్నో గ్రామాలను మండలాలుగా చేసిన కేసీఆర్ కోటకొండతో పాటుకాన్‌కుర్తి, గార్లపహడ్‌లకు అవకాశం కల్పించాలని కోరారు. చెన్నప్పయాదవ్, యాదగిరి, సలీం, రాములు పాల్గొన్నారు.

దున్నపోతు బలిని అడ్డుకున్న పోలీసులు

ధన్వాడ: మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గజలమ్మ అవ్వ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బలి ఇచ్చేందుకు తీసుకువచ్చిన దున్నపోతులను మంగళవారం రాత్రి స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై ఎస్ఐ రమేష్‌ను సంప్రదించగా.. జంతుబలిని ఎవరూ ప్రోత్సహించకూడదని అన్నారు. అమ్మవారికి బలి ఇచ్చేందుకు దున్నపోతును తెచ్చినట్లు తెలియడంతో వెంటనే అడ్డుకున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి



అనుషాను సన్మానిస్తున్న మాదాసి కురవ సంఘం నాయకులు

నారాయణపేట టౌన్: ఇటీవల పంజాబ్‌లో నిర్వహించిన కిక్ బాక్సింగ్ పోటీల్లో మరికల్ మండల కేంద్రానికి చెందిన కుమారి కాంతిఅనుషా కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మాదాసి కురవ సంక్షేమ సంఘం నాయకులు ఆమెను శాలువా, పూలమాలతో సన్మానించారు. జ్ఞాపిక అందించారు. ఈసందర్భంగా మాదాసి కురువ సంక్షేమ సంఘం కన్వీనర్ ప్రభాకర్‌వర్ధన్ మాట్లాడుతూ జిల్లాకు మంచి పేరు తెచ్చారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుషాకు రూ.రెండు లక్షలు ఇచ్చి ప్రోత్సహించేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మాదాసి కురవ సంక్షేమ సంఘం నాయకులు సాయిబాబా, రాములు, అలేనూర్ వినోద్, తిప్పణ్ణ, బాలరాజ్, సిద్ధు, వినోద్, హోటల్ రాములు, వెంకటేష్, మొగులప్ప, రవి, బాలరాజ్ పాల్గొన్నారు.

‘అభ్యాసమిత్ర’ పకడ్బందీగా అమలు చేయాలి



పాఠశాలను తనిఖీ చేస్తున్న బృందం సభ్యులు

నారాయణపేట రూరల్ : జిల్లాలో అమలుచేస్తున్న వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఎంఓ విద్యాసాగర్ అన్నారు. వెలుగు పర్యవేక్షక బృందం సభ్యులు బుధవారం మండలంలోని పేరపళ్ల, బైరంకొండ, శేర్నపల్లి పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కృత్యాలు పరిశీలించి టీచర్లు బోధిస్తున్న విదానం పర్యవేక్షించారు. తెలుగు, ఆంగ్లం, గణితంపై పట్టుసాధించడానికి ఒక్కొ సబ్జెక్టును అభ్యాస దీపికల్లో సూచించిన విధంగా 45నిమిషాల చొప్పున బోధించి సొంతంగా చిన్నారులతో పూర్తి చేయించాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మార్సీలో సమావేశం నిర్వహించి ఏఎంఓ మాట్లాడారు. వర్క్‌బుక్‌లకు పరిమితం కాకుండా టీఎల్ఎంలను సద్వినియోగం చేసుకోవాలని, బోధించిన అంశాలను టీచర్ డైరీలో నమోదు చేయాలని, జూలై 10న నిర్వహించిన బేస్‌లైన్ టెస్ట్ పత్రాలు మూల్యాంకనం చేయాలన్నారు. సమావేశంలో వీరమల్లేష్, లక్ష్మన్, రాజునాయక్, భాస్కర్‌రెడ్డి, రాఘవేంద్ర, నరేందర్, అపర్ణ, జానకిరాములు, రషీద్ ఉన్నారు.

షీటీంపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న షీటీమ్ బృందం సభ్యుడు

నారాయణపేట రూరల్ : మహిళలు అత్యవసర సమయంలో తమ రక్షణకు షీ టీమ్స్ ఉంటాయనే విషయంపై అవగాహన కల్గి ఉండాలని షీ-టీమ్ బృందం సభ్యులు అన్నారు. బుధవారం స్థానిక సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 7901022492కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, టీచర్లు, షీటీమ్ సభ్యులు బాలరాజు, సమీనా పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు అంటరానితనం తదితర అంశాలపై బుధవారం పోలీసు కళాబృందం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట, పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ సురేందర్‌గౌడ్‌ను పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయులు రవి, మోహన్‌రావు, విజయలక్ష్మీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

14వ రోజు కొనసాగిన సమ్మె



ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులు

నారాయణపేట రూరల్ : సమస్యల సాధనకోసం కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహ విమర్శించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేపడుతున్న సమ్మెకు బుధవారం పలువురు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం జీపీ కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వెంకటయ్య, హన్మంతు, రవి, వెంకటేష్, రాజు, రాయప్ప, కృష్ణయ్య, భగవంతు, గోవిందు, కృష్ణయ్య, చంద్రమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 14వ రోజైన బుధవారం కొనసాగింది. కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటుచేయాలని, జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ప్రమాదాల్లో మృతిచెందిన కుటుంబాలకు రూ.10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇఫ్టూ అధ్యక్షుడు కిరణ్, వెంకటేష్, భగవంతు, రాంచద్రి, నర్సింహ, నారాయణ, శ్రీనివాసులు, నర్సింహ, కిష్టప్ప, నరేష్, సాయన్న, రాజు, ఆంజనేయులు, రాములు, బాల్‌రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో కార్మికుల ధర్నా..

క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా



నారాయణపేట రూరల్ : క్రీడల అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని నూతన డీవైఎస్ఓ వెంకటేష్ శెట్టి అన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయనను బుధవారం మినీ స్టేడియం గ్రౌండ్‌లో పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ మహేష్‌తోపాటు పలువురు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం వ్యాయామం చేయడంతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, సిబ్బంది సాయినాథ్, స్పైరోస్ నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఊట్కూర్: మండలంలోని తొగటివిజయ్ గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. బుధవారం అంత్యక్రియలకు పదోతరగతి మిత్రబృందం ఆజాద్ ఫ్రెండ్స్ సభ్యులు వారి కుటుంబానికి రూ. 25 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూ. 17వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కూతల్ నాగేశ్, సభ్యులు కర్ణాకర్, రమేశ్, ఆనంద్, నరేశ్, మధు, రఘుగౌడ్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధిచెప్పాలి

దామరగిద్ద: రైతాంగానికి 24గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తూ అన్నివిధాలుగా అండగా ఉండటాన్ని ఓర్చుకునే పీసీసీ అధ్యక్షుడికి రైతులు రాబోవురోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎంపీపీ నర్సప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రేవంత్ వ్యాఖ్యలను నిరసిస్తూ రైతువేదికలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు రైతుబీమా, వ్యవసాయానికి పగటిపూట ఉచితవిద్యుత్ అందిస్తుందన్నారు. దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, తిప్పన్న, ఎంపీటీసీ కొండప్ప, శ్రీనివాస్ శెట్టి పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మక్తల్: పట్టణంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో బుధవారం శ్రావణమాసం పురస్కరించుకుని 33రోజులు పారాయణం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం అధ్యక్షురాలు మీరాబాయి, జిల్లా కోశాధికారి రేఖ తెలిపారు. విజయ, బోరిశెట్టి పద్మ, సరళ పాల్గొన్నారు.

గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు

నారాయణపేట: విద్యార్థులు తాము ఎంచుకున్న గమ్యం చేరేంత వరకు విశ్రమించొద్దపి స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ ఆకాంక్షించారు. బుధవారం పట్టణంలోని మైనార్టీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియెట్ దశ ఎంతో కీలకమన్నారు. నిర్దేశిత లక్ష్యాలను చేరడంలో ప్రాధాన పాత్ర పోసిస్తుందన్నారు. మైనార్టీల అభ్యున్నతికీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతోగాను కృషి చేస్తుందన్నారు. అనంతరం ఆయనను కళాశాల అధ్యాపక, విద్యార్థుల బృందం శాలువాతో సన్మానించారు. వార్డు కౌన్సిలర్ అమీరుద్దీన్, తఖీచాంద్ , ప్రిన్సిపల్, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మక్తల్: మండలంలోని బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివసేనరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షుడిగా తులసి రాజుయాదవ్‌ను ఉపాధ్యక్షుడిగా గుంత రవిని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా బాసిత్‌ఖాన్, రామాన్‌గౌడ్, శ్రీకాంత్, ప్రకాష్‌రెడ్డి, నర్సింహ, మాగనూర్ అనంద్, లింగం , కృష్ణ, సురేష్, కుమ్మరిరాజు, శ్యామ్‌లను ప్రకటించారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి

ఊట్కూర్: ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేయాలని జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి కోరారు. బుధవారం మండలంలోని అవుసలోనిపల్లిలో యూత్ జోడో-బూత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయాన్ని పండుగల మార్చిన ఘనత కాంగ్రెస్‌దని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, నాయకులు అయూబ్‌ఖాన్, రామ్‌సింగ్‌నాయక్, తులసిరాజ్‌యాదవ్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, బాలప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం సజావుగా జరిగేలా చర్యలు



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఊట్కూరు: పోలీసు, రెవెన్యూ సిబ్బంది కలిసి మొహర్రం వేడుకలు సజావుగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని తహసిల్దార్ తిరుపతయ్య కోరారు. బుధవారం మండలంలో మొహరం వేడుకలను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పోలీసు అధికారులతో, రెవెన్యూ సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఊట్కూరు, చిన్నపొర్ల, పులిమామిడి, పగిడిమారి తదితర గ్రామాల్లో జరిగే మొహరం సందర్భంగా శాంతిభద్రత విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తల గురించి పోలీసు అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సీఐ రాములాల్, ఎస్ఐ రమేష్, ఆర్ఐ రాఘవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి



రైతు బీమాకు నమోదు చేసుకున్న రైతులతో ఏఈఓ

కోస్గి: రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ వినోద్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని లోదిపూర్‌లో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న రైతులు కొత్తగా పాసుబుక్కులు పొంది ఉంటే ఆధార్‌కార్డ్, పాస్‌బుక్ జిరాక్స్‌లతో ఆయాగ్రామాల ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

వచ్చేనెల 4న చలో హైదరాబాద్



గర్జన పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

మరికల్: పంచాయతీ కార్మికులకు శాపంగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆగస్టు 4న చేపట్టిన చలో హైదరాబాద్ కార్మిక గర్జన జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కో-శాధికారి రామాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని కార్మిక గర్జన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్మికులకు కనీస వేతనం 19వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేబర్‌కార్డు ఉన్న ప్రతిభవన నిర్మాణ కార్మికులుకు రూ. 6వేల పెన్షన్ అమలు చేయాలని కోరారు. అలాగే పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి గర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలయ్య, రాజన్న, మోహన్, కుర్మక్క, రోజా, లలిత, రాజమ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

మక్తల్: ఉపాధ్యాయ సమస్యలపై పోరాట కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. ఈ మేరకు పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సూర్యచంద్ర, వెంకట్‌స్వామి, హైమవిత, పరందారాములు, రాజేష్, శేఖర్, పరంజ్యోతి, మహేందర్, వెంకటేష్, రాజు, వెంకటయ్య, హన్మంతు, దుబ్బన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కోస్గి: రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయాలని తపస్ జిల్లా కార్యదర్శి చెన్నయ్య అన్నారు. బుధవారం గుండుమాల్ మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఆ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌నాయక్, అనంతయ్య, గౌరవ అధ్యక్షురాలు గిరిజ సంయుక్త ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో భానుప్రకాష్, కృష్ణయ్య, మనోహర్, ప్రశాంత్, రాజశేఖర్, వీరేంద్రబాబు, కేశవులు, స్వర్ణలత, అంబిబాయ్, వనజతోపాటు పలువురు పాల్గొన్నారు.

దామరగిద్ద: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని కాన్‌కుర్తి పాఠశాలలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 22 వరకు సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. తిరుపతయ్య, శ్రీనివాస్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి, లక్ష్మణ్, శశీధర్, విశ్వేశ్వరయ్య, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

మక్తల్: తపస్ ఆధ్వర్యంలో మండలంలోని మాద్వార్, లింగంపల్లి పాఠశాలల్లో ఉపాధ్యాయుల చేత సంతకాల సేకరణ బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రాము, ప్రహ్లాద్, ఆంజనేయులు, రాము, జగదీష్, నర్సిరెడ్డి, సురేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్‌ను సద్వినియోగం చేసుకోండి



మొబైల్‌ఫోన్‌ను బాధితుడికి అందిస్తున్న ఎస్ఐ

నర్వ: సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సీహెచ్ కురుమయ్య అన్నారు. బుధవారం మండలంలోని పాథర్చేడ్‌కు చెందిన కె.రాఘవేందర్‌గౌడ్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితుడు మొబైల్ ఫోన్‌పోవడంతో సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడంతో ఐటీ కోర్ సాయంతో చోరికి గురైన మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

మక్తల్: మండలంలోని జక్లేర్ గ్రామానికి చెందిన ఎండీ మహబూబ్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్ సీఈఐఆర్ సాయంతో గుర్తించి బుధవారం స్థానిక రెండో ఎస్ఐ అచారి చేతులమీదుగా బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించారు. కార్యక్రమంలో హెచ్‌సీ బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.